దుర్గాదేవి అలంకరణలో అమ్మవార్లు

చిట్టమూరు: మండలంలోని మల్లాంలో ఉన్న కామాక్షి అమ్మవారు ఆదివారం దుర్గాదేవిగా భక్తులకు దర్శనమిచ్చారు. భక్తులు పెద్ద సంఖ్యలో తరలివచ్చి అమ్మవారిని దర్శించుకున్నారు. ఉభయదారులుగా వాకాడు మండలం రావిగుంటపాళెంకు చెందిన దేవారెడ్డి వెంకటకృష్ణారెడ్డి, సుమతమ్మ వ్యవహరించారు.

దుర్గాదేవిగా దర్శనమిచ్చిన అమ్మవార్లు

నాయుడుపేట టౌన్: శరన్నవరాత్రి ఉత్సవాల సందర్భంగా మండలంలోని పలు ఆలయాల్లో ఆదివారం అమ్మవార్లు దుర్గాదేవిగా భక్తులకు దర్శనమిచ్చారు. గ్రామదేవత పోలేరమ్మ, మూకాంబికా దేవి ఆలయాల్లో అమ్మవారికి దుర్గాదేవి అలంకరణ చేశారు. నాయుడు పేట పట్టణంలోని వాసవీ కన్యకాపరమేశ్వరి మహిషాసుర మర్ధినిగా, స్వర్ణముఖి నది ఒడ్డున ఉన్న దుర్గామల్లేశ్వర దేవి దుర్గాదేవిగా దర్శనమిచ్చారు. శ్రీవల్లీ దేవసేన సమేత షణ్ముగ సుబ్రమణ్యేశ్వర స్వామి ఆలయంలో చండీ హోమం చేపట్టారు. శివాలయంలోని అఖిలాండేశ్వరిని చందనం, కుంకుమతో అలంకరించారు.

మహాదుర్గగా బాలా త్రిపురసుందరిదేవి

సైదాపురం: వెలసిన బాలా త్రిపురసుందరిదేవి అమ్మవారు మహా దుర్గాదేవిగా దర్శనమిచ్చారు. ఉభయదారులుగా ఎం.నాగరాజు వ్యవహరించారు.

దుర్గాదేవిగా పార్వతీదేవి

దక్కిలి: మండలంలోని దేవునివెల్లంపల్లిలో వెలసిన స్తంభాల గిరీశ్వరయ్యస్వామి ఆలయంలో పార్వతీదేవి అమ్మవారు దుర్గాదేవిగా దర్శనమిచ్చారు. అదే విధంగా వెలికల్లు గ్రామదేవత రేణుకా యల్లమ్మ దుర్గాదేవి అలంకరణలో భక్తులను అనుగ్రహించారు.

దుర్గాదేవిగా ఆదిలక్ష్మి

చిల్లకూరు : మండలంలోని కలవకొండ గ్రామంలో వెలసిన లక్ష్మీనరసింహస్వామి ఆలయంలో వెలసిన ఆదిలక్ష్మి అమ్మవారు ఆదివారం దుర్గాదేవిగా భక్తులకు దర్శనమిచ్చారు. మహిళలు సామూహిక కుంకుమార్చన చేశారు. సాయంత్రం అమ్మవారికి దుర్గాదేవి అలంకరణ చేసి భక్తులకు దర్శనం కల్పించారు. ఉభయకర్తలుగా పారిచెర్లవారిపాళెం, తిప్పగుంటపాళెంకు చెందిన వరిదిరెడ్డి రామోహన్‌రెడ్డి, గిరిజమ్మ, యల్లంటి ప్రభాకర్, సులోచనమ్మ వ్యవహరించారు. ఆలయ ఈఓ నవీన్‌కుమార్, ట్రస్టు బోర్డు చైర్మన్ కందల ఆనంద్ పర్యవేక్షించారు.

విశ్వశాంతి ఆశ్రమంలో ప్రత్యేక పూజలు

రాపూరు: శరన్నవరాత్రి ఉత్సవాలల్లో భాగంగా ఆదివారం పెంచలకోనలోని మాతృదేవి విశ్వశాంతి ఆశ్రమంలో దుర్గాష్టమిని ఘనంగా జరుపుకున్నారు. ఇందులో భాగంగా లలితాంబికాదేవికి ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం గణేష హోమం, నవగ్రహశాంతి హోమం, రుద్ర హోమం, గాయత్రీ హోమం నిర్వహించారు. రాత్రి లలితా పరమేశ్వరిదేవికి కుంకుమార్చన, దర్బారు, ఏకాంత, పల్లకి, ఊంజల్ సేవలు చేశారు.

బంగారు చీరలో ముత్యాలమ్మ

చిల్లకూరు : తీర ప్రాంతంలో కొలువైన ముత్యాలమ్మ అమ్మవారం ఆదివారం బంగారు చీరలో దర్శనమిచ్చారు. ఉదయం విశేష అభిషేకాల అనంతరం బంగారు చీరను అలంకరించారు. 200 మంది మహిళలతో లక్ష కుంకుమార్చన చేయించారు. సాయంత్రం దుర్గాదేవిగా అలంకరించి రథంపై కొలువుదీర్చి మాడ వీధుల్లో ఊరేగించారు. ఉభయకర్తగా ట్రస్టు బోర్డు మాజీ చైర్మన్ వేమారెడ్డి మురళీమోహన్‌రెడ్డి వ్యవహరించారు. ఆలయ ఈవో నవీన్‌కుమార్, ట్రస్టు బోర్డు చైర్ పర్సన్ సిద్దారెడ్డి ఇంద్రసేనమ్మ పర్యవేక్షించారు.

విజయలక్ష్మీదేవిగా ఆదిలక్ష్మి అమ్మవారు

రాపూరు: పెంచలకోనలో వెలసిన ఆదిలక్ష్మీదేవి అమ్మవారు విజయలక్ష్మీదేవిగా భక్తులకు దర్శనమిచ్చారు. ఉదయం అమ్మవారికి స్నపన తిరుమంజనం చేశారు. రాత్రి విజయలక్ష్మీదేవిగా అలంకరించి తిరుచ్చిలో కొలువుతీర్చి క్షేత్రోత్సవం నిర్వహించారు. రాపూరులోని కన్యకాపరమేశ్వరి దుర్గాదేవిగా భక్తులకు దర్శనమిచ్చారు. వేపినాపి సమీపంలోని అంకమ్మతల్లి దుర్గాదేవిగా భక్తులకు దర్శనమిచ్చారు.

మహిషాసుర మర్దినిగా అమ్మవార్లు

వెంకటగిరి రూరల్ : వెంకటగిరి పట్టణంలోని కర్ణమ్మ వీధిలోని హరహర కేంద్రంలో వెలసిన కాత్యాయని దేవి, కన్యకా పరమేశ్వరి అమ్మవార్లు మహిషాసుర మర్దినిగా దర్శనమిచ్చారు. వెలమపాళెంలోని మంద నాంచారమ్మ కనక దుర్గమ్మగా కొలువుదీరారు. హరహర క్షేత్రంలోని వెంకటేశ్వరస్వామి మూల విరాట్ బలరామ అవతారం, కన్యకాపరమేశ్వరిని రుద్రాక్షలతో అలంకరించారు.

దుర్గాదేవిగా రాజరాజేశ్వరి

గూడూరు రూరల్ : గూడూరు పట్టణం హైస్కూల్ రోడ్డులో వెలసిన రాజరాజేశ్వరి, పాతబస్టాండు వద్దనున్న ద్రౌపదీదేవి, సాయిసత్సంగ నిలయంలో విజయదుర్గ, సొసైటీలోని నారాయణమ్మ పేరంటాళ్లు అమ్మవార్లు ఆదివారం రాత్రి దుర్గాదేవిగా దర్శనమిచ్చారు. బజారువీధిలో కన్యకా పరమేశ్వరి చాముండేశ్వరిగా, రాజావీధిలోని గంగమ్మ పరమేశ్వరి మహిషాసుర మర్దినిగా భక్తులను అనుగ్రహించారు.




చిల్లకూరు: బంగారు చీరలో ముత్యాలమ్మ, నాయుడుపేట: దుర్గాదేవి అలంకారంలో మూకాంబికాదేవి



చిట్టమూరు: దుర్గాదేవి అలంకరణలో కామాక్షీదేవి



దుర్గాదేవిగా ద్రౌపదీదేవి



నాయుడుపేట: దుర్గాదేవిగా పోలేరమ్మ



నాయుడుపేట: మహిషాసుర మర్దినిగా కన్యకా పరమేశ్వరి



దుర్గాదేవిగా దుర్గామల్లేశ్వరి




వెంకటగిరిరూరల్: కనకదుర్గగా మందనాంచారమ్మ, మహిషాసుర మర్దినిగా కాత్యాయని దేవి




వెంకటగిరి రూరల్ : మహిషాసుర మర్దినిగా కన్యకా పరమేశ్వరి, బలరాముడిగా వెంకటేశ్వరస్వామి



రుద్రాక్షల అలంకరణలో కన్యకా పరమేశ్వరి




రాపూరు- విజయలక్ష్మీదేవిగా ఆదిలక్ష్మీదేవి



పోతుకొండలో దుర్గాదేవిగా అంకమ్మ



హోమం చేస్తున్న విజయేశ్వరిదేవి



దక్కిలి: దుర్గాదేవిగా పార్వతీదేవి



దుర్గాదేవిగా రేణుకా యల్లమ్మ



సైదాపురం: మహాదుర్గగా బాలాత్రిపుర సుందరి



చిల్లకూరు : దుర్గాదేవిగా ఆదిలక్ష్మి

చెంగాళమ్మకు సారె

సూళ్లూరుపేట రూరల్ : దసరా ఉత్సవాల్లో భాగంగా చెంగాళమ్మకు ఆదివారం పట్టణంలోని సూళ్లూరు, నాగరాజుపురం, వాటంబేడు రోడ్డు ప్రాంత వాసులు అమ్మణ్ణికి సారె సమర్పించారు. సారె ఊరేగింపులో ఎమ్మెల్యే కిలివేటి సంజీవయ్య పాల్గొని అమ్మవారిని దర్శించుకున్నారు. ఆలయంలో చండీ యాగం చేశారు. మున్సిపల్ చైర్మన్ దబ్బల శ్రీమంత్ రెడ్డి, హారిక దంపతులు ఉభయకర్తలుగా వ్యవహించారు. అమ్మవారు భక్తులకు దుర్గాదేవి అలంకారంలో దర్శనమిచ్చారు. కన్యకాపరమేశ్వరి అమ్మవారు మహిషాసుర మర్దినిగా, గంగాపార్వతి సమేత నాగేశ్వర స్వామి ఆలయంలో పార్వతి అమ్మవారు కూడా మహిషాసుర మర్దినిగా భక్తులకు దర్శనమిచ్చారు.



దుర్గాదేవి అలంకారం చెంగాళమ్మ



ప్రజలతో కలిసి ఊరేగింపుగా సారె తీసుకువస్తున్న ఎమ్మెల్యే కిలివేటి సంజీవయ్య

నగర సంకీర్తన

వాకాడు : స్థానిక షిరిడీ సాయిబాబా ఆలయంలో ఆదివారం నగర సంకీర్తనను ఘనంగా నిర్వహించారు. భక్తులు సాయి బాబా చిత్ర పటాన్ని పట్టుకుని భజన చేస్తూ తిరిగారు.

కండలేరులో 11.508 టీఎంసీలు

రాపూరు: కండలేరు జలాశయంలో ఆదివారం నాటికి 11.508 టీఎంసీ నీరు నిల్వ ఉన్నట్లు ఈఈ విజయకుమార్‌రెడ్డి తెలిపారు. హెడ్ రెగ్యులేటర్ నుంచి సత్యసాయిగంగకు 40, పిన్నేరు వాగుకు 5, మొదటి బ్రాంచ్ కెనాల్‌కు 5, లోలెవల్ స్లూయిస్‌కు 30 క్యూసెక్కుల నీటిని విడుదల చేస్తున్నట్లు వివరించారు.



CHANGE OF NAME

I, Narra Asokudu, S/o Venkata rathnam, Aged 49 Years, Residing at Tapaindlu Village, Minamala mudi Post, Doravarisatram Mandal, Sri Potti Sreeramulu Nellore District (Present :Tirupati District), Andhra Pradesh-524123, would henceforth be known as "Narra Ashok, S/o Late. Venkatarathnam".

వెండి కవచాలు బహూకరణ



కవచాలను తీసుకువస్తున్న దాతలు

నాయుడుపేట టౌన్: పట్టణంలోని అంకాళమ్మ పరమేశ్వరికి ఆదివారం గిరిప్రకాష్, లక్ష్మీ కల్పన కుటుంబ సభ్యులు ఇత్తడి కవచాలు అందజేశారు. వారు కవచాలతో ఊరేగింపుగా ఆలయం వద్దకు వచ్చారు. అనంతరం వాటిని అర్చకులు చదలవాడ సోమశేఖర్‌శర్మకు అందజేశారు. కవచాలను అమ్మవారికి అలంకరించి ప్రత్యేక పూజలు చేశారు. మధ్యాహ్నం అన్నదానం చేశారు.

వృద్ధులకు దాతల చేయూత



నాయుడుపేట టౌన్ : పట్టణంలోని జీసెస్ ఫౌండేషన్ ఆశ్రమంలో ఉన్న వృద్ధులకు ఆదివారం స్థానిక వైఎస్సార్ సీపీ నాయకులు తంబిరెడ్డి మధుసూదన్‌రెడ్డి నాలుగు బియ్యం బస్తాలు, సబ్బులు, నూనె, తదితర వస్తువులను వితరణ చేశారు. నిత్యావసర సరుకుల కోసం కొంత నగదు ఇచ్చారు. దాతకు ఆశ్రమ నిర్వాహకురాలు మునిరత్నమ్మ కృతజ్ఞతలు తెలిపారు.

పేదలకు దుప్పట్ల వితరణ



గూడూరు రూరల్ : గూడూరు పట్టణంలోని బాలాజీనగర్ సెంటర్ వద్ద ఆదివారం హీరాబెన్ మాతాజీ గ్లోబల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో కేంద్ర హోంమంత్రి అమిత్‌షా పుట్టిన రోజును ఘనంగా నిర్వహించారు. ట్రస్ట్ నిర్వాహకులు కంకణాల పెంచలనాయుడు పేదలకు దుప్పట్లు, ఆహార ప్యాకెట్లు అందజేశారు.

భక్తిశ్రద్ధలతో భగవతి మల్లికాంబ ఆరాధనోత్సవాలు

నాయుడుపేట టౌన్ : మండలంలోని అయ్యప్పరెడ్డి పాళెం ఎంపీ చక్కెర పరిశ్రమ సమీపంలో ఉన్న భగవతి మల్లికాంబ ఆరాధన మహోత్సవాలను ఆదివారం భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రత్యేక అలంకరణలు చేశారు. మహిళలు లక్ష కుంకుమార్చన చేశారు. మధ్యాహ్న భక్తులకు అన్నదానం చేశారు. ఆలయ చైర్మన్ అమాస వెంకట సుబ్బయ్య, ఆధ్యాత్మిక గురువులు వటుకనాథస్వామి, రామానారాయణ, మల్లికార్జున తదితరులు పాల్గొన్నారు.



పూల అలంకరణలో భగవతి మల్లికాంబ

నిత్యావసర సరుకుల పంపిణీ



సరుకులు అందజేస్తున్న సింహపురి రెడ్డి సంక్షేమ సంఘం ప్రతినిధులు

గూడూరు రూరల్ : గున్నం సేవా ట్రస్ట్ భరోసా కార్యక్రమంలో భాగంగా ఆదివారం సింహపురి రెడ్డి సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో గూడూరు పట్టణంలోని డీఎస్ఆర్ కమ్యూనిటీ హాలు ఆడిటోరియంలో నిరుపేద వృద్ధులకు నిత్యావసర సరుకులు పంపిణీ చేశారు. సింహపురి రెడ్డి సంక్షేమ సంఘం ప్రతినిధులు దశరథరామిరెడ్డి, బ్రజేంద్రరెడ్డి, కృష్ణారెడ్డి, శ్రీనివాసులురెడ్డి, వెంకటకృష్ణారెడ్డి పాల్గొన్నారు.

ప్రమాదాల నివారణకు చర్యలు

నాయుడుపేట టౌన్: విన్నమాల గ్రామ జాతీయ రహదారి కూడలి వద్ద నిరంతరం ప్రమాదాలు చోటుచేసుకుంటున్నాయి. ఈ క్రమంలో విన్నమాల గ్రామ మాజీ సర్పంచ్ అమవరపు రమణమ్మ, రఘురామయ్య కుమారులు సురేంద్రబాబు, సత్యం సహకారంతో ప్రమాదాల నివారణకు చర్యలు తీసుకున్నట్టు ఎస్ఐ శ్రీకాంత్ తెలిపారు. కూడలి వద్ద వాహనాల వేగాన్ని నియంత్రించేలా ఆదివారం రెండు వైపులా డ్రమ్ములు ఏర్పాటు చేశామన్నారు. అదే విధంగా తరకూ ప్రమాదాలు జరిగే కూడళ్లలోనూ వేగ నియంత్రణకు చర్యలు చేపడతామని ఎస్ఐ తెలిపారు.

వైభవంగా చండీ హోమం

గూడూరు రూరల్ : గూడూరు పట్టణంలోని శ్రీసాయి సత్సంగ నిలయం విజయదుర్గ ఉప పీఠంలో ఆదివారం అమ్మవారు దుర్గాదేవి అలంకారంలో భక్తులకు దర్శనమిచ్చారు. సాయిసత్సంగం నిర్వాహకులు కోట సునీల్‌కుమార్ ఆధ్వర్యంలో చండీ హోమాన్ని నిర్వహించారు. అనంతరం పూర్ణాహుతి చేశారు. విజయ దశమి సందర్భంగా సోమవారం రత్రి అమ్మవారి గ్రామోత్సవం నిర్వహించనున్నట్లు సునీల్‌కుమార్ తెలిపారు.

తాళ్లమ్మకు ప్రత్యేక పూజలు

గూడూరు రూరల్ : గూడూరు సమీపంలో వెలసిన గ్రామ దేవత తాళ్లమ్మకు ఆదివారం ప్రత్యేక పూజలు చేశారు. వైఎస్సార్ చారిటబుల్ ట్రస్టు అధ్యక్షుడు బత్తిన విజయకుమార్ అమ్మవారిని దర్శించుకున్నారు. ఆయనకు ఆలయ కమిటీ సభ్యులు తీర్థప్రసాదాలు అందజేశారు. ఉభయదారులు నాగిశెట్టి వెంకటేశ్వర్లు, రామచంద్రయ్య, హిందూ ధర్మ ప్రచార పరిషత్ పాలకమండలి సభ్యుడు దగ్గోలు సురేంద్ర, బాబు జయరామయ్య, గణకల దామోదర్, వంశీ, రమణయ్య తదితరులు పాల్గొన్నారు.

భక్తిశ్రద్ధలతో నాగార్పమ్మకు పూజలు

ఓజిలి: ఓజిలి గ్రామదేవత నాగార్పమ్మకు ఆదివారం ప్రత్యేక పూజలు చేశారు. మహిళలు కుంకుమ పూజ చేశారు. అలాగే ఇనుగుంట, కురుగొండ, వజ్జవారి పాలెం, పున్నేపల్లి, మనవాలి, భట్లకనుపూరు గ్రామాల్లోని అమ్మణ్ణి ఆలయాల్లోనూ పూజలు చేశారు.

మద్యం దుకాణం తొలగించాలని నిరసన

బాలాయపల్లి (డక్కిలి) : మండలంలోని మేల్చూరు ఎస్టీ కాలనీ దగ్గర ఏర్పాటు చేసిన మద్యం దుకాణాన్ని తొలగించాలని స్థానికులు డిమాండ్ చేశారు. వారు ఆదివారం నిరసన తెలిపారు. కాలనీలో మద్యం దుకాణం ఏర్పాటు చేయడం వల్ల ఇబ్బందులు పడుతున్నామని తెలిపారు.

ఉత్సవాల్లో ఘర్షణ

దొరవారిసత్రం: గొల్లపాళెంలోని ఎస్టీ కాలనీలో ఉన్న వెంకటేశ్వరస్వామి ఆలయంలో శనివారం రాత్రి నిర్వహించిన ఉత్సవాల్లో రెండు కుటుంబాల మధ్య ఘర్షణ చోటు చేసుకుంది. దీంతో పలువురు గాయపడ్డారు. ఇరువర్గాల వారి ఫిర్యాదు మేరకు ఎస్ఐ తిరుమలరావు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

ఉచిత వైద్య శిబిరానికి స్పందన

బాలాయపల్లి (డక్కిలి): బాలాయపల్లి జెడ్పీ ఉన్నత పాఠశాలలో ఆదివారం నిర్వహించిన ఉచిత కంటి వైద్య శిబిరానికి విశేష స్పందన లభించింది. చాగణం లలితమ్మ, భాస్కర్‌రావు మెమోరియల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో తిరుపతి ఎస్వీ అరవింద నేత్రాలయ వైద్యులు సుమారు 200 మందికి వైద్య పరీక్షలు చేశారు.





